‘మహాలక్ష్మి’ కోసం పూర్తి వివరాలు సేకరించాలి

- ‘ప్రజా పాలన’ యాప్‌లో నమోదు చేయాలి
- 7 నుంచి 14వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు
- అధికారులు, ప్రత్యేకాధికారులు విజయవంతం చేయాలి
- కలెక్టర్ శివలింగయ్య
- వార్డులు, గ్రామాల్లో ఇంటింటా సర్వేపై ఆకస్మిక తనిఖీ

జనగామ రూరల్ : పెంబర్తిలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య

లింగాలఘనపురం: గ్యాస్ కనెక్షన్ల వివరాలు సేకరిస్తున్న అధికారులు

జనగామ రూరల్, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకంలో రూ.500కే గ్యాస్ సిలిండర్ కోసం తప్పుగా నమోదు చేసిన దరఖాస్తుదారుల నుంచి పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులను కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశించారు. గురువారం మండలంలోని పెంబర్తి, జిల్లా కేంద్రంలోని మూడో వార్డు, లింగాల ఘనపురంలోని కళ్లెం గ్రామంలో అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో ఈ నెల 7నుంచి 14 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల వివరాల సేకరణ సర్వే చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ.. గ్యాస్ డెలివరీ రిసిప్ట్‌లో ఉన్న కన్జ్యూమర్ ఖాతా నంబర్ పూర్తి వివరాలను సేకరించి స్పష్టమైన సమాచారం ప్రజాపాలన ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల ప రిషత్ అభివృద్ధి అధికారులు, మండల విస్తరణ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన యాప్‌లో నమోదుపై తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, ఆర్డీవో మురళీకృష్ణ, డీసీఎస్‌వో రోజారాణి, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో ఇంటింటా సర్వే

బచ్చన్నపేట : మండలంలోని గ్రామాల్లో గ్యాస్ పథకం అమలు కోసం అధికారులు ఇంటింటా సర్వే ప్రారంభించారు. ఆలింపూర్, నారాయణపురం గ్రామాల్లో అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి గ్యాస్ కనెక్షన్ వెరిఫికేషన్ చేశారు. తప్పుగా ఉంటే యాప్‌లో వెంటనే నమో దు చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మ సూద్, కార్యదర్శులు రేవతి, దేవీప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు వినోద, విజయ, రమాదేవి, వీవోలు లలిత, కవిత, ఆశ కార్యకర్తలు స్వప్న, ప్రమీల, కారోబార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వివరాలు అందించాలి

లింగాల ఘనపురం: ఇంటింటి సర్వేలో దరఖాస్తుదారులు సమగ్ర వివరాలు అందించి సహకరించాలని ఎంపీవో మల్లికార్జున్ కోరారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరు పూర్తి వివరాలు తెలుపలేదని, వాటి కోసం ఇంటింటికీ వెళ్లి సేకరిస్తున్నామన్నారు. గ్యాస్ కనెక్షన్ నంబర్‌తో పాటు, ఏజెన్సీ, ఆధార్, రేషన్‌కార్డు ప్రతులను అందించాలన్నారు. కార్యదర్శి ప్రవీణ్‌కుమా ర్, కారోబార్ సురేశ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, విజయలక్ష్మి, సావిత్రి, సీఏలు తహరా, స్వాతి ఆశ కార్యకర్తలు పద్మ, వరలక్ష్మి, రమేశ్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో రామ్మూర్తి

‘మహాలక్ష్మి’ లబ్ధిదారుల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 8: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మ హాలక్ష్మి పథకం కోసం వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. దరఖాస్తుల్లో సరైన విధంగా నింపని వారి జాబితా ప్రకారం జీపీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, సీఏలు ఇంటింటికీ వెళ్లి గ్యాస్ నంబర్ సేకరించి యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్డీవో, గ్రామ ప్రత్యేకాధికారి వాసం రామ్మూర్తి, తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీని సమర్థవంతంగా నిర్వహించాలి : ఆర్డీవో

జఫర్‌గఢ్: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేయనున్న సబ్సిడీ గ్యాస్ డేటా ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి అన్నారు. గురువారం తిడుగు జీపీలో చేపట్టిన డేటా ఎంట్రీని ఆయన పరిశీలించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.500లకు గ్యాస్ పథకాన్ని అమలు చేసేలా డేటా ఎంట్రీని సమర్థవంతంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ ఆంజనేయులు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మయ్యను సన్మానిస్తున్న అర్జున్

గడ్డం సమ్మయ్యకు సన్మానం

దేవరుప్పుల, ఫిబ్రవరి 8: పద్మశ్రీ అవార్డు గ్రహీత, చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను బీఆర్‌ఎస్ మండల యూత్ నాయకుడు వంగ అర్జున్ సన్మానించాడు. గురువారం కోలుకొండలోని చందన గార్డెన్‌లో నిర్వహించిన వేడుకలో సమ్మయ్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మయ్య తమ గ్రామానికి చెందిన వాడు కావడం గర్వకారణమని, ఆయన కుటుంబం తరతరాలుగా జానపద కళచిందు యక్షగానాన్ని పోషిస్తూ జీవనాన్ని గడుపుతున్నారన్నారు. గడ్డం సమ్మయ్య కళను గుర్తించి పద్మశ్రీ అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజు, గడ్డం సోమరాజ్, ముసిగుంపుల వెంకన్న, స్థానికులు పాల్గొన్నారు.

నేడు కెనాల్ పనులు పరిశీలించనున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 8: స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్ రైట్ మెయిన్ కెనాల్ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ నెల 9న పరిశీలించనున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కెనాల్‌తోపాటు స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి, లింగాలఘన్‌పూర్ మండలంలోని తానేధార్‌పల్లి, అక్కపల్లిగూడం, బోయిన గూడం, కోమటిగూడం, కంచనపల్లి, శ్రీమన్నారాయణపురం, నవాబుపేట రిజర్వాయర్ వరకు ప్రధాన కాల్వలు, ఉప కాల్వలను పరిశీలిస్తారని, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు హాజరుకావాలని కోరారు. అక్కపల్లిగూడం గ్రామంలోని మెయిన్ కెనాల్‌పై భాగంలో సుమారు వెయ్యి ఎకరాలను రైతులు సాగు చేస్తుంటారని, ఈ కెనాల్‌పై వంతెన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వంతెన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శ్రీహరి దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామ రైతు యార (సెల్) కొమురెళ్లి తెలిపారు. ఈ కెనాల్‌పై వరద నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఎస్‌పీ (సూపర్ ప్రాసెస్) నుంచి రైతులు వెళ్తున్నారని, వర్షాలు కురిస్తే తమ పంటపొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను కూడా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించనున్నారు.

ప్రజల రుణం తీర్చుకోలేనిది : ఉప సర్పంచ్

లక్ష్మీనర్సయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 8: తనను వార్డు మెంబర్‌గా, ఉపసర్పంచ్‌గా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన గ్రామస్తులకు రుణపడి ఉంటానని ఇప్పగూడం మాజీ ఉప సర్పంచ్ పోకల లక్ష్మీనర్సయ్య అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ పాలకమండలి పదవీ కాలం ముగియడంతో ఉపసర్పంచ్ పోకల లక్ష్మీనర్సయ్యను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవి ముగిసిపోయినా, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ శక్తి మేరకు ప్రజాసేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో గట్టయ్య, చట్ల రాజ్‌కుమార్, చట్ల పెద్దరమేష్, మొలుగూరి సుధాకర్, చట్ల రమేష్, పొగాకు శ్రీనివాస్, చట్ల సత్యం, కర్నె శ్రీనివాస్, మడత గోపాల్, ఆకుల మురారి, చట్ల ఉపేందర్, చట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

CHANGE OF NAME

★I, GOLI PULLAIAH (Old Name), R/o. H.No. 2-121, Jayapuram (V), Narsimhulapeta (Mdl.), Mahabubabad (Dist.)- 506324, T.S., Changed My Name as GOLI PULLA REDDY (New Name) S/o. GOLI VENKATA NARSAIAH.
NTW-5688

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

జిల్లా ఓటర్లు 7,48,570

- మహిళా ఓటర్లు 3,78,688 మంది
- పురుషుల సంఖ్య 3,69,859
- 23 మంది ట్రాన్స్‌జెండర్లు
- తుది ఓటర్ల జాబితా వెల్లడించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య

జనగామ, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటరు జాబితా సవరణకు అవకాశమిచ్చిన ఎన్నికల సంఘం మార్పులు, చేర్పులు, సవరణల తర్వాత అధికారులు ఓటర్ల లెక్కను తేల్చారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఓటర్ల తుది జాబితాను వెల్లడించారు. జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 7,48, 570కు చేరగా, మహిళలు 3,78,688, పురుషులు 3,69,85 9, ట్రాన్స్‌జెండర్లు 23 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. రెండు నెలలుగా కొత్త ఓటర్ల నమోదుతో పాటు డూప్లికేట్, డబ్లింగ్ ఓట్లను తొ లగించడం, ఓటర్లు తమ వివరాలు అప్డేట్ చేసుకున్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడంతో తాజాగా ఓటర్ల తుది జాబితా విడుదలైంది.

2024 జనవరి ఒక టి నాటికి కొత్త ఓటర్ల సంఖ్య 14,541 మంది కాగా, ఇందులో పురుషులు 5,454 మంది, మహిళలు 9,085 మంది, ట్రాన్స్ జెండర్లు ఇద్దరు ఉన్నారు. ఈ మేరకు ఓటర్ల జాబితాలో 18 సంవత్సరాలు నిండిన వారి సంఖ్య మొత్తం 22,023. పురుషులు 12,381 మంది, మహిళలు 9641 మంది, ఉండగా ట్రాన్స్ జెండర్ ఒకరు ఉన్నారు. ఈ తుది జాబితా తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. 18ఏళ్లు నిండిన ఓటర్లు జాబితాలో తమ పేరును పరిశీలించుకోవచ్చని పేర్కొన్నారు.

సోమేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా సోమేశ్వరస్వామి మాస కల్యాణం

పాలకుర్తి, ఫిబ్రవరి 8: స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం చండిక అమ్మవారి ఆలయంలో చండికా సమేత సోమేశ్వరస్వామికి మాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

వ్య.కా.సం జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్

కరపత్రాలను పంపిణీ చేస్తున్న సుధాకర్

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 8: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న తలపెట్టిన భారత్ బంద్(కార్మిక సమ్మెను)ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం(వ్య.కా.సం) జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ కోరారు. గురువారం మండలంలోని సాగరంలో ‘కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం’ కరపత్రాలను ఆయన పంపిణీ చేసి అనంతరం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను మానిటైజేషన్ పేరుతో కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, నాయకులు సమ్మయ్య, రమేశ్, సత్తయ్య, గోపాల్, కుమార్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుకు 2,200 దరఖాస్తులు

వివరాలు వెల్లడించిన తహసీల్దార్

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 8: పట్టభద్రుల ఓటు నమోదు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 6తో ముగియడంతో 2,200 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దరఖాస్తులను పరిశీలిస్తామని, ఎన్నికల కమిషన్ ఇచ్చిన జాబితాలో ఉన్న యూనివర్సిటీల నుంచి పట్టభద్రుల దరఖాస్తులను మాత్రమే అంగీకరిస్తారన్నారు. గత ఎన్నికల్లో మండలంలో 1,256 మంది పురుషులు, 620 మంది స్త్రీలు ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

నిఖిల్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సారంగపాణి

గుండెపోటుతో ఇద్దరు యువకుల మృతి

స్టేషన్ ఘన్‌పూర్/ రఘునాథపల్లి, ఫిబ్రవరి 8: గుండెపోటుతో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి మండలాల్లో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. స్టేషన్ ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన రమేశ్-లలిత దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు నిఖిల్(19) చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో తల్లి కూలీ, వ్యవసాయ పనులు చేసుకుంటూ పోషించుకుంటున్నది. గురువారం ఉదయం నిఖిల్‌కు గుండెపోటు రావడంతో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి నిఖిల్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచులు సత్తు రవి, రజితా రాజేశ్, మాజీ ఎంపీటీసీ సామేల్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేశ్, నాయకులు ఎం రాఘవారెడ్డి, సంపత్ రాజు, బీ సమ్మయ్య ఉన్నారు.

కోమల్లలో వెంకటస్వామి..

వెంకటస్వామి(ఫైల్)

రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామానికి చెందిన బొల్లపల్లి వెంకటస్వామి (శివ) (42) మండల కేంద్రంలోని అలెక్స్‌రెడ్డి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. గురువారం ఉదయం స్నానం చేస్తుండగా ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు జనగామ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. వెంకటస్వామి అందరితో కలివిడిగా ఉండేవాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని చూసేందుకు గ్రామస్తులు తరలివచ్చారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

‘గృహజ్యోతి’ కోసం వివరాలు ఇవ్వండి

జనగామ ట్రాన్స్‌కో డీఈ లక్ష్మీనారాయణరెడ్డి

జనగామ, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): గృహజ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో అందించిన సమాచార ధ్రువీకరణ కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని జనగామ ట్రాన్స్‌కో డీఈ (ఆపరేషన్)ఎం లక్ష్మీనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తు రశీదు, ఆహార భద్రతకార్డు (రేషన్ కార్డు) నంబర్, ఆధార్‌కార్డు నంబర్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల సిబ్బంది వచ్చినప్పుడు అందుబాటులో లేకుటే వివరాలను మీ దగ్గరలోని విద్యుత్ ఏఈ, డీఈఈ కార్యాలయాల్లో అందించాలని కోరారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమూర్తి, కనకయ్య

బచ్చన్నపేట, ఫిబ్రవరి 8: టీఎస్‌యూటీఎఫ్ బచ్చన్నపేట మండలశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు తెలిపా రు. గురువారం మండల కేంద్రం లో నిర్వహించి సమావేశంలో ఆ యన మాట్లాడారు. అధ్యక్షుడిగా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కనకయ్య, ఉపాధ్యక్షులుగా నరసింహారావు, నర్సమ్మ, కోశాధికారిగా కనకయ్య, కార్యదర్శులుగా రమేశ్, నవీన్, సురేశ్, సంజయ్ నాగేందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సద్గుణా చా రి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా బాలకిషన్, కల్చరల్ కమిటీ కన్వీనర్లుగా గణే శ్, స్వప్న ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 8: బీఎస్పీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి ప్యాట రాజు, అధ్యక్షుడు జలగం ప్రవీణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చింతల చరణ్‌తేజ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మారపాక కుమార్, బీబీ యఫ్, కన్వీనర్‌గా చెరుపల్లి అశోక్ చక్రవర్తిని నయమించినట్లు ప్రవీణ్ పేర్కొన్నారు.

షాపల్లిలో చోరీ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 8: మండలంలోని షాపల్లి గ్రామంలో గురువారం పట్టపగలు పాత ఇత్తడి, ఇనుప సామాను చోరీకి గురవగా, చోరీకి యత్నించిన ఇద్దరిని గ్రామస్తులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన కోన వేణుగోపాల్‌రెడ్డి ఇంట్లో గుర్తు తెలియని యువకుడు, యువతి చోరీకి పాల్పడ్డారు. గమనించిన గ్రామస్తులు పట్టుకొని విచారించగా వారి వద్ద పాత ఇత్తడి, ఇనుప సామాను లభ్యమవండంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

జనగామ అర్బన్ సీఐగా రఘుపతిరెడ్డి

బాధ్యతలు చేపట్టిన సీఐలు రఘుపతి, శ్రీనివాస్‌యాదవ్

జనగామ, ఫిబ్రవరి 8 (నమస్తే తె లంగాణ) : జనగామ అర్బ న్ సీఐగా ఎల్ రఘుపతిరెడ్డి గురువారం బా ధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎలబోయిన శ్రీనివాస్ రఘునాథపల్లి రూరల్ సీఐగా బదిలీ అయ్యారు. ఈ మేరకు బదిలీపై వెళ్తున్న, బాధ్యతలు చేపట్టిన సీఐలు రఘుపతిరెడ్డి, శ్రీనివాస్‌ను పోలీసు అధికారులు, పట్టణ ప్రముఖులు సన్మానించారు.

రఘునాథపల్లి రూరల్ సీఐగా శ్రీనివాస్‌యాదవ్

రఘునాథపల్లి: రఘునాథపల్లి రూరల్ సీఐగా ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి వరంగల్ ఐటీసెల్‌కు బదిలీ కాగా, జనగామలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్‌యాదవ్ రఘునాథపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. మండల ప్రజలు శాంతి భద్రత పరిరక్షణకు సహరించాలని, సమస్యలుంటే నేరుగా తన కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించి ఇబ్బందులు పడొద్దన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందిస్తేనే గుర్తింపు

తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి

లింగాల ఘనపురం, ఫిబ్రవరి 8: ప్రజలకు మెరుగైన సేవలందిస్తే ప్రజలు, ప్రభుత్వాలు తప్పక గుర్తిస్తాయని తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూపారాణీభూపాల్‌రెడ్డిని స్వగృహంలో ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు. నెల్లుట్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు సాధించడం రాష్ట్రానికే గర్వ కారణమన్నారు. ఇందులో సర్పంచ్ స్వరూపారాణి భూపాల్‌రెడ్డి పట్టుదల, అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలు ఎన్నో ఉన్నాయన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందు కోవడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ప్రతి గ్రామం నెల్లుట్లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్ రెడ్డి, నాయకులు ఆరుట్ల లోక్‌మంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ స్వరూపరాణీభూపాల్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న జైపాల్‌రెడ్డి

వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

గాయపడిన బిజన్

నర్మెట, ఫిబ్రవరి 8: వీధి కుక్కలు దాడి చేయడంతో బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని మల్కపేట గ్రామంలో గురువారం జరిగింది. స్థానికుల కథ నం ప్రకారం.. గ్రామానికి చెందిన బానోత్ హుస్సేన్ కుమారుడు బిజన్ ఇంటి ఎదుట ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా బాలుడిపై దాడి చేయగా ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే జనగామ జిల్లా దవాఖానకు తరలించగా ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. బాలుడు జనగామలోని ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నాడు. వీధి కుక్కలను అరికట్టాలని గ్రామస్తులు, యువకులు కోరారు.

రైలు నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 8: మండలంలోని ఇప్పగూడం- చాగల్లు గ్రామాల మధ్య డౌన్ లైన్ రైల్వే ట్రాక్‌లో రైలు నుంచి ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందాడు. మృతుడికి 45 ఏళ్ల వయసు ఉంటుందని, గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని జీఆర్‌పీ అధికారులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు జనగామ జీఆర్‌పీ సిబ్బందిని గానీ 87126 58603 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్

గ్రామస్తులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్

రఘునాథపల్లి, ఫిబ్రవరి 8: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ గ్రామాల్లో చేపట్టే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని వెల్ది గ్రామాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామస్తులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రతి రోజూ రోడ్లు శుభ్రం చేసి డ్రైనేజీల్లో సిల్ట్‌ను తొలగించి మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై గుంతలు పడితే వెంటనే పూడ్చించాలని, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన పారిశుధ్య పనులు చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రఘునందన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నోముల సాయిబాబా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

పాలకుర్తి : పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ఆయన డ్రైనేజీ శుభ్రత పనులు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల అరెస్ట్

ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల అరెస్టు చూపుతున్న పోలీసులు

కొడకండ్ల, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలో ఎస్సై శ్రావణ్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులను అరెస్టు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశానికి వెళ్తున్న సందర్భంగా అరెస్టు చేశామన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్, జనగామ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ వీరేశ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు జాటోత్ రాహుల్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ నర్సింహనాయక్, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు జాటోత్ రామూనాయక్, ధరావత్ శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.